# స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- ప్రజలకు అందుతున్న పథకాలపై బిఆర్ఎస్ నేతలు పిచ్చి కూతలు
- మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్,
- చుంచుపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం





**కొత్తగూడెం, డిసెంబర్04(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ కార్యకర్తలను ప్రభుత్వంలో భాగస్వాములను చేయాల్సిన సమయం ఆసన్నమైందని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చుంచుపల్లి మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. ఈ సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి మాట్లాడుతు 2023 అసెంబ్లీ ఎన్నికలు మొదలు సింగరేణి ఎన్నికలు, లోక్ సభ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సత్తా ఏమిటనేది బీఆర్ఎస్, బీజేపీలకు రుచి చూపించి నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు తిరుగులేదని చాటి చెప్పామని, రేపు రాబోయే స్థానిక ఎన్నికల్లో అదే జోష్ చూపించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి తెలియ చెప్పి స్థానిక ఎన్నికల్లో క్లిన్ స్విప్ చేయాలనీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వరుసగా బిఆర్ఎస్‌కు ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెబుతున్నా కూడ గులాబీ పార్టీ నేతల బుద్ధి మాత్రం మారలేదని ప్రజలకు అందుతున్న పథకాలపై పిచ్చి కూతలు కూస్తున్నారని, వారికి పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి బుద్ధి చెబుతామన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వైపు మొగ్గు చూపుతున్నారని, గత 4 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు మొదలుకుని మొన్నటి లోక్‌సభ ఎన్నికల వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చాలా కష్టపడ్డారని, ఇప్పుడు రానున్న స్థానిక ఎన్నికల్లో వాళ్ళను గెలిపించుకునే బాధ్యత తమపై ఉందని దాన్ని సమిష్టిగా పంచి మిమ్మల్ని గెలిపిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో బలంగా వినిపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, ప్రత్యేకంగా మహిళల కోసం ఉచిత విద్యుత్, రూ.500 కే సిలిండర్, రైతుల విషయానికి వస్తే దేశంలో ఎక్కడా లేనివిధంగా రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టిందని, అదేవిధంగా వరి ధాన్యానికి రూ.500 బోనస్, పేద ప్రజల కోసం వైద్య సేవలను ఉద్దేశించి ఆరోగ్యశ్రీని మెరుగుపరచడం, కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ అనేది కార్యక్రమాలను పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అందిస్తున్నామని వీటిని క్షేత్ర స్థాయిలో తెలియచేయాల్సిన భాద్యత కాంగ్రెస్ నాయకులు మొదలు, కార్యకర్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే సెంట్రల్ కమిటీ సభ్యులు వైశ్రీనివాస్ రెడ్డి, పెద్దబాబు, చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంతోటి పాల్, పూనెం శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ పరంజ్యోతి, మాజీ ఎంపీటీసీ రుక్మిణి, మాజీ ఎంపీపీ బానోత్ కెస్లీ, గొల్ల శ్రీను, పెనగడప నాగరాజు, కనకరాజు, సునీల్, లక్ష్మణ్ నాయక్, మంగీలాల్ నాయక్, వెంకన్న, మండల నాయకులు, కార్యకర్తలు, మరియు తదితరులు పాల్గొన్నారు.



## కష్టానికి దక్కిన సత్కారం...

- జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కుంచం వెంకటేష్
- గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

**కొత్తగూడెం, డిసెంబర్04(కెరటం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కుంచం వెంకటేష్ ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీలో విధేయుడిగా.. పార్టీని నమ్ముకుని ఉంటున్న కుంచం వెంకటేష్‌కు సముచిత స్థానం దక్కడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుంచం వెంకటేష్ మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా గెలిపించిన జిల్లా యూత్ సభ్యులకు, గెలుపు కోసం నిరంతరం శ్రమించిన జిల్లాలోని అన్ని నియోజకవర్గాల అధ్యక్షులకు, మండల పార్టీ అధ్యక్షులకు, పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో అవకాశం కల్పించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావుతో పాటు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్‌కు, జిల్లా ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మోరే భాస్కర్‌కు ఘన నివాళి

**కొత్తగూడెం, డిసెంబర్04(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ ఉద్యమకారుడు పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి 2001 నుండి నేటి వరకు బిఆర్ఎస్ పార్టీ నిబద్ధతగల కార్యకర్తగా పనిచేన కొత్తగూడెం మున్సిపల్ మాజీ కౌన్సిలర్, గ్రంధాలయం మాజీ డైరెక్టర్ మోరే భాస్కర్ మరణం దురదృష్టకరం వారి అకాల మరణానికి జిల్లా బీఆర్ఎస్ పార్టీ పక్షాన పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్లు, గ్రంధాలయం మాజీ చైర్మన్ డిందిగాల రాజేందర్, అన్ని మండలాల అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితర ముఖ్యనాయకులు అందరూ జిల్లా పార్టీ కార్యాలయంలో మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేసి, రామవరం నాగయ్యగడ్డలో స్వగృహానికి చేరుకొని మోరే భాస్కర్ పార్థివదేహానికి పార్టీ జెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# గుమ్మడి వెన్నెల ఘనంగా సత్కరించిన మద్దెల

**కొత్తగూడెం, డిసెంబర్04(కెరటం ప్రతినిధి)**



అణగారిన ప్రజల అన్నార్తుల అభాగ్యుల నిరుపేదల గుండెచప్పుడై, గొంతుకై ఆర్తనాధమై, తన పాట ద్వారా ప్రతిధ్వనించి, తెలంగాణ ఉద్యమానికి తన పాట ద్వారా ఊపిరి పోసి, ఆఖరి శ్వాస వరకు అంబేద్కర్ ఆశయాల సాధన కొరకు, సమ సమాజ స్థాపన కొరకు, తన జీవితాన్ని అంకితం చేసి, ధారపోసి, త్యాగాలు చేసి అమరుడైన, ప్రజా యుద్ధనౌక స్వర్గీయ గద్దర్ అన్న గారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,, కవి సినీ గీత రచయిత గాయకులు సమాజసేవకులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు. మాదాపూర్‌లో గల తెలంగాణ సాంస్కృతిక మండలి కార్యాలయంలో ఇటీవల నూతనంగా తెలంగాణ సాంస్కృతిక మండలి చైర్మన్గా, నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రజా యుద్ధనౌక స్వర్గీయ గద్దర్ అన్న కుమార్తె, గద్దర్ ఆశయాల వారసురాలు, అభ్యుదయ వాది, ఉన్నత విద్యావంతురాలు గుమ్మడి వెన్నెలని వారి చాంబర్లో కలిసి, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తన బృందంతో కలిసి వారిని ఘనంగా సత్కరించి అభినందించి, శుభ సూచకంగా స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రతిష్టాత్మక పదవికి వారిని ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, ప్రజా ఉత్తుంగ తరంగం, ఆదర్శ నాయకుడు డైనమిక్ రేవంత్ రెడ్డికి, అభ్యుదయ వాది ప్రజాస్వామిక వాది అపరిమిత మేధావి ,అంబేద్కర్ ఆశయాల వారసుడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ , గద్దర్ అన్న ఆశయాల సాధన కోసం కృషి చేయాలని, పేద కళాకారులకు పెన్షన్లు, ఇళ్ల స్థలాలు వారి ఆర్థిక అభివృద్ధి కోసం ప్రణాళిక, వృద్ధ కళాకారులకు పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, మొదలైన అంశాలపై దృష్టి సారించాలని, తెలంగాణ ప్రజల కళల ప్రాచుర్యం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల, గుమ్మడి వెన్నెలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గుమ్మడి వెన్నెల స్పందిస్తూ, రాష్ట్రమంతా తిరిగి కళాకారుల స్థితిగతులను తెలుసుకుంటానని, వారి ఆర్థిక అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తానని, తెలంగాణ కళల ప్రాచుర్యం కోసం మరియు నాన్నగారైన స్వర్గీయ గద్దర్ గారి ఆశయాల సాధన కోసం తప్పకుండా కృషి చేస్తానని , తనను సత్కరించి అభినందించిన తనకు అత్యంత సన్నిహితులు దేవుడిచ్చిన అన్నయ్య లాంటి ఆచార్య డాక్టర్ మద్దెల శివ కుమార్ లాంటి బహుముఖ ప్రజ్ఞాశాలి మన తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఆత్మీయ ఆహ్లాద తరుణంలో ఆచార్య డాక్టర్ మద్దెల ,స్వర్గీయ గద్దర్ అన్న ఆలపించిన భూమి కోసం చిత్రంలోని భద్రం కొడుకో ,జంజమల్ మరి గీతాలను గద్దర్ అన్నను అనుకరిస్తూ పాడి అందరినీ అలరించారు అధ్యంతం అలరించిన ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక మండలి చైర్మన్ గుమ్మడి వెన్నెల, అభ్యుదయ కళా సేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతో పాటు సినీ కొరియోగ్రాఫర్స్ అసోసియేషన్ మాజీ సెక్రటరీ రామన్న, సినీ నటులు, చిత్రపురి కాలనీ వెల్ఫేర్ సొసైటీ సంయుక్త కార్యదర్శి తాండూర్ ధనరాజ్, సామాజిక దళిత ఉద్యమ నాయకులు కాకెల్లి సైమన్, అభ్యుదయ వాది వరప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


